క్లుప్తంగా

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న వెంకన్న

మఠంపల్లి : మండలంలోని గుర్రంబోడుతండాలో ట్రాక్టర్ బోల్తాపడి మృతిచెందిన ముడావత్ వినోద్ కుటుంబానికి ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు రూ.5వేల నగదును గురువారం ఫౌండేషన్ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న ద్వారా అందజేశారు. కార్యక్రమంలో ఓజో ఫౌండేషన్ సభ్యులు సాదాసోత్ రవి, నాగునాయక్, సాయిబాబా, బాబు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

గరిడేపల్లి : మండల కేంద్రానికి చెందిన శెనగా నిసోమయ్య ఇటీవల మృతి చెందాడు. ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు 50 కిలోల బియ్యాన్ని ఫౌండేషన్ సభ్యుల ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యకమంలో ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న, సభ్యులు కానుగు అనిల్ గౌడ్, వినయ్, గోపి, నాగయ్య, వీరబాబు, స్థానిక పెద్దలు ఉన్నారు.

ప్రతి రైతు అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేయాలి



కూడలి గ్రామంలో రైతులతో మాట్లాడుతున్న గోపయ్య

మోతె : ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి ప్రతి రైతు ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం సాగు ప్రారంభించాలని వ్యవసాయ సామాజిక కార్యకర్త ఎం.గోపయ్య కోరారు. గురువారం మండల కేంద్రంతో పాటు, సిరిపుకొండ, రావిపహాడ్, కూడలి, రావికుంటతండా, అన్నారిగూడెం, ఉర్లుగొండ గ్రామాలలో ప్రకృతి వ్యవసాయంపై చేపట్టిన రైతు చైతన్య యాత్రలో ఆయన మాట్లాడారు. గత 60 ఏళ్లుగా రసాయన వ్యవసాయం చేస్తుండడంతో భూసారం దెబ్బతినడంతో పాటు ఆహారం కలుషితమవుతోందని, దీంతో క్యాన్సర్, షుగర్, బీపీ, గుండె సంబంధిత జబ్బులు వ్యాపిస్తున్నాయన్నారు. కావున రైతులు కుటుంబ అవసరాలకు రసాయన ఎరువులు, పురుగు మందులను ఉపయోగించకుండా ప్రకృతి వ్యవసాయం చేయాలని కోరారు. అనంతరం సేంద్రియ ఎరువులు, కషాయాల తయారీపై రైతులకు అవగాహన కల్పించారు.

నాయకుల పరామర్శ

గరిడేపల్లి : గరిడేపల్లి మండలానికి చెందిన ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేవీ సత్యనారాయణ తండ్రి వెంకటేశ్వర్లు ఆకస్మిక మృతి పట్ల ఎస్టీయూ రాష్ట్ర నాయకులు సంతాపం తెలిపారు. గురువారం వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు సదానందగౌడ్, పర్వత రెడ్డి, నాయకులు బి.వెంకటేశ్వర్లు, వి.నాగేశ్వరరావు, పి.అంజయ్య, జి. నాగరాజు, ఎంఈఓ చత్రునాయక్, యూటీఎఫ్, పీఆర్‌టీయూ నాయకులు నాగేశ్వరరావు, బాబునాయక్, జీహెచ్ఎం సువర్ణ, ఉపాధ్యాయులు కేవీ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

బీసీలకు 50 శాతం టిక్కెట్లు కేటాయించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 50 శాతం టిక్కెట్లు కేటాయించాలని, మహిళలకు ప్రాధాన్యత కల్పించాలని విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చీకూరి లీలావతి కోరారు. గురువారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆమె వెంట పలువురు బీసీ నాయకులు, మహిళలు తదితరులు ఉన్నారు.

సేంద్రియ సేద్యంతో రైతులకు ఆదాయం



బెట్టితండాలో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

పాలకవీడు: సేంద్రియ సేద్యంతో రైతులు ఆదాయం పొందవచ్చని, తక్కువ ఖర్చులతో పంటలు సాగు చేయొచ్చని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త లవకుమార్ అన్నారు. గురువారం పాలకవీడు మండలంలోని బెట్టితండా గ్రామంలో ప్రకృతి సేద్యంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సేంద్రియ సాగు విధానంపై పలు సూచనలు చేశారు. రసాయన వాడకాలతో భూసారం దెబ్బతింటుందని, పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు మృతి చెందుతాయన్నారు. దీంతో దిగుబడులపై తీవ్ర ప్రభావం పడటమే కాకుండా రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. ఘన, ద్రవ జీవామృతం, నీమాస్త్రం, పంచగవ్య కషాయాల తయారీని ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. కార్యక్రమంలో కేవీకే మృత్తిక శాస్త్రవేత్తలు కిరణ్, ఆదర్శ్, రైతులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి



కోదాడఅర్బన్ : బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మఠంపల్లిలో నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు



కోదాడరూరల్ : జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

కోదాడఅర్బన్ : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు మరువలేనివని పలు పార్టీల నాయకులు కొనియాడారు. జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి కాంగ్రెస్, పందిరి ఫౌండేషన్ నాయకులు వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆవుదొడ్డి ధనమూర్తి, కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, షాబుద్దీన్, కర్రి సుబ్బారావు, కోటిరెడ్డి, సైదానాయక్, దావల్, వెంకటేశ్వర్లు, పందిరి ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ పందిరి నాగిరెడ్డి, ఎమ్మెస్ విద్యా సంస్థల సీఈఓ ఎస్ఎస్‌రావు, జలంధర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి.. బాబు జగ్జీవన్‌రామ్

కోదాడరూరల్ : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలో టీడీపీ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉప్పగండ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పిడతల శ్రీనివాసరావు, ఉన్నం హనుమంతరావు, సురేష్, రేవంత్‌రెడ్డి, రాంమోహన్‌రావు, హబీబ్, బాబా, దుర్గారావు ఉన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ వర్ధతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బానోతు జగన్‌నాయక్, సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ ముడావత్ కొండానాయక్, మాజీ సర్పంచ్ కొండేటి సుధాకర్‌రెడ్డి, ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ అంజనేయులు, ఎంఈఓ చత్రునాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, సైదులు, జయరాజు, రవీందర్ నాయక్, ఇమ్మానియేల్, తదితరులు ఉన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ మండల కన్వీనర్ మిట్టగణుపు మోష, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దున్నా అభిమన్యు, ఎంఈఎఫ్ జాతీయ కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు, నాయకులు వేపూరి పర్వతాలు, బాణాల నాగరాజు, బెల్లంకొండ సత్యనారాయణ, నర్సయ్య పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

చిలుకూరు : మండల కేంద్రంలోని హరిజనవాడలో గురువారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు వడ్డేపల్లి కోటేష్, ఏపూరి రాజు మాదిగ, సిద్దెల శ్రీను, కందుకూరి యల్లయ్య, వడ్డేపల్లి వీరబాబు, వీరబాబు, సైదులు, వీరస్వామి, అంజి తదితరులు పాల్గొన్నారు.



చిలుకూరులో..



నడిగూడెంలో..

ఉచిత న్యాయ సహాయం అందించాలి



లీగల్ ఎయిడ్ సభ్యులుగా నియామకమైన సభ్యులతో జడ్జి శ్యామ్‌సుందర్

కోదాడఅర్బన్ : కోదాడ కోర్టులలో లీగల్ ఎయిడ్ అడ్వకేట్‌గా, రిటైనర్ అడ్వకేట్‌లుగా నియమితులైన న్యాయవాదులు పేదలకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు కృషి చేయాలని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్యామ్‌సుందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్యలు సూచించారు. లీగల్ ఎయిడ్, రిటైనర్ అడ్వకేట్‌లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కోదాడ కోర్టులో జడ్జిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జడ్జీలు నూతనంగా నియమితులైన వారిని అభినందించారు. కాగా కోదాడ కోర్టు లీగల్ ఎయిడ్ అడ్వకేట్‌గా మందా వెంకటేశ్వర్లు, రిటైనర్ అడ్వకేట్స్‌గా జానీపాషా, హేమలత, రొడ్డ శ్రీధర్, చలం, నాగరాజులు నియమితులయ్యారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిన నాగార్జునరావు, కార్యదర్శి సాధు శరత్‌బాబు, న్యాయవాదులు ఎస్ఆర్‌కే మూర్తి, యడ్లపల్లి వెంకటేశ్వర్లు, నాళం రాజన్న తదితరులు పాల్గొన్నారు.

9న బ్రహ్మగర్జన బహిరంగ సభ



సమావేశంలో మాట్లాడుతున్న ఫణికుమార్‌శర్మ

హుజూర్‌నగర్ : హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో ఈనెల 9న నిర్వహించే బ్రహ్మ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని బ్రహ్మ గర్జన సభ జిల్లా కన్వీనర్ అన్నంబోట్ల ఫణికుమార్‌శర్మ అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభ సన్నాహక సమావేశంలో వాల్ పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణుల అస్తిత్వం, కుల ధర్మ పరిరక్షణకు, రాజకీయ పురోగమనం కోసం కలిసికట్టుగా నడవాలని అన్నారు. తమ న్యాయ పరమైన కోర్కెల సాధన కోసం నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఇటీవల మృతి చెందిన బ్రాహ్మణులకు సంతాపం తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఆర్ శ్రీనివాసశర్మ, ఎం.దామోదరాచార్యులు, ఐ.శ్రీనివాసశాస్త్రి, చంద్రశేఖరశర్మ, గిరిబాబు, రామకృష్ణ, ఉమ తదితరులు పాల్గొన్నారు.

'చలో కలెక్టరేట్'ను విజయవంతం చేయాలి

నేరేడుచర్ల : భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం (నేడు) నిర్వహించ తలపెట్టిన కలెక్టరేట్ వద్ద ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి కోరారు. గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

జంతువుల వ్యాధులపై అప్రమత్తత అవసరం



హుజూర్‌నగర్ : పెంపుడు కుక్కకు రేబిస్ నివారణ టీకా వేస్తున్న పశు వైద్యశాల సహాయ సంచాలకుడు

హుజూర్‌నగర్ : పెంపుడు జంతువులకు వచ్చే వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ రూపకుమార్ అన్నారు. గురువారం ప్రపంచ పశుసంక్రమిక వ్యాధుల నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హుజూర్‌నగర్‌లోని పశు వైద్యశాలలో 72 పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంపుడు జంతువులకు అనారోగ్యం కలిగిందని గుర్తిస్తే వెంటనే సమీపంలోని పశు వైద్యశాలకు తీసుకురావాలని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పశు వైద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, గాయత్రి భాస్కర్, పశువైద్య సిబ్బంది, పెంపుడు కుక్కల యజమానులు పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు

మఠంపల్లి : మండల కేంద్రంలోని పశువైద్య కేంద్రంలో గురువారం ప్రపంచ పశుసంక్రమణ వ్యాధుల నియంత్రణ దినోత్సవం సందర్భంగా కుక్కలకు ఉచితంగా రేబిస్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండేటి సుధాకర్‌రెడ్డి, పంచాయతీ కోఆప్షన్ సభ్యుడు వల్లపుదాసు సురేష్‌గౌడ్, కాసాని మహేష్‌గౌడ్, మండల పశువైద్యాధికారి డా.కట్టా శంకర్, పశువైద్య సిబ్బంది, గోపాలమిత్రలు ఉన్నారు.

సమీకృత మార్కెట్ పనులు ప్రారంభించాలని ఆందోళన



నిరసన వ్యక్తం చేస్తున్న బీఎస్పీ నాయకులు

నేరేడుచర్ల : పట్టణంలో సమీకృత మార్కెట్ పనులను త్వరతగతిన ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ గురువారం బీఎస్పీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్ మాట్లాడుతూ పట్టణంలోని జాన్‌పహాడ్ రోడ్డులో సమీకృత మార్కెట్ నిర్మాణానికి రూ.90 లక్షలు మంజూరు చేసినప్పటికీ పనులు చేపట్టలేదని తెలిపారు. కోర్టులో కేసు వేసిన వారితో ఉన్నతాధికారులు మాట్లాడి సమస్యను పరిష్కరించి త్వరితగతిన పనులు చేపట్టాలన్నారు. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సుబ్బుగౌడ్, నాయకులు జిలకర రామస్వామి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కర్రి సతీష్‌రెడ్డి, నవీన్, సురేష్ తదితరులు ఉన్నారు.

ప్రమాదకరంగా హెచ్చరిక బోర్డు



గోపాలపురం వద్ద హైవేపై ప్రమాదకరంగా ఉన్న హెచ్చరిక బోర్డు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురం వద్ద కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపై ఉన్న సర్వీస్ రోడ్డు హెచ్చరిక బోర్డును గత రెండు రోజుల క్రితం అర్ధరాత్రి సమయంలో లారీ అతివేగంగా ఢీ కోట్టింది. దీంతో హెచ్చరిక బోర్డు రహదారి పక్కన ప్రమాదకరంగా వంగి ప్రమాదకరంగా ఉండటంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. నేషనల్ హైవే అధికారులు స్పందించి బోర్డును తొలగించి నూతన బోర్డు ఏర్పాటు చేయాలని వాహనదారులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

10న కలెక్టరేట్ ఎదుట ధర్నా

చిలుకూరు : సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట ఈ నెల 10వ తేదీన కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేయనున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు ఆర్థిక సహాయంతో పాటు మోటార్ బైకులు, తాటి చెట్లు ఎక్కేందుకు సేఫ్టీ మోకులను అందించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



నోటు పుస్తకాలతో విద్యార్థులు

హుజూర్‌నగర్ : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని హెచ్ఎం లబ్దుల్ లతీఫ్ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ప్రభుత్వ మంజూరు చేసి ఉచిత నోటు పుస్తకాలను విద్యార్థులకు ఆయన అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయాలి



అడ్డా కూలీలతో మాట్లాడుతున్న సోమయ్యగౌడ్

హుజూర్‌నగర్ : కార్మిక హక్కుల సాధన కోసం కలెక్టరేట్ వద్ద ఈనెల 7న నిర్వహించబోయే మహాధర్నాను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై.సోమయ్య గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని శాంతి స్థూపం వద్ద అడ్డా కార్మికులతో మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వి.వెంకన్న, బాలశౌరిరెడ్డి, ముస్తఫా, రామకృష్ణ, వేణు, వెంకన్న, శ్యామ్, లక్ష్మీ, యాదమ్మ, సైదమ్మ, బుజ్జి పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

చిలుకూరు : మండల కేంద్రంలోని 10వ వార్డులో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. డ్రైయినేజీ పూడిక తీయాలని పలుమార్లు గ్రామ సర్పంచ్, కార్యదర్శికి చెప్పినా పట్టించుకోవడం లేదని వార్డు ప్రజలు అంటున్నారు. డ్రెయినేజీ అధ్వానంగా మారడంతో దుర్వాసనతో పాటు దోమలు స్వైర విహారం చేస్తున్నాయని, దీంతో జ్వరాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కోదాడరూరల్ : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు



హుజూర్‌నగర్‌రూరల్ : నిరవధిక సమ్మెలో పాల్గొన్న పంచాయతీ సిబ్బంది

మఠంపల్లి : గ్రామ పంచాయతీ కార్మికుల సర్వీసులను ప్రభుత్వం క్రమబద్ధీకరించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ సిబ్బంది చేపట్టిన రిలే నిరాహార దీక్షను ఆయన ప్రారంభించి మాట్లాడారు. జీపీ కార్మికులు బతుకులు మార్చేందుకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్, జిల్లా కమిటీ సభ్యుడు భూక్యా పాండునాయక్, సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రన్మియా, పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇంటి రవి, ఎం.మైసయ్య, కార్మికులు దేవదానం, రహీం, వెంకటి, గురవారెడ్డి, అంజయ్య, నాగయ్య, వెంకటేశ్వర్లు, శ్రీను, కిట్టయ్య తదితరులు ఉన్నారు.

అర్హులైన కార్మికులకు ప్రమోషన్ ఇవ్వాలి

మేళ్లచెరువు : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.19వేలతో పాటు అర్హులకు ప్రమోషన్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, వెంకటి, జ్యోతి, మల్లికార్జున్, మోసే, మరియమ్మ, వీరయ్య, కాశీనాథం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు పెంచాలి

మునగాల : తమ డిమాండ్ల సాధన కోసం గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేపట్టారు. ముందుగా మండలంలోని 22 గ్రామ పంచాయతీల పరిధిలోని 80 మంది కార్మికులు ధర్నా చేసి అనంతరం సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా నిరాహార దీక్ష శిబిరాన్ని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం ప్రారంభించి మాట్లాడారు. జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. జీఓ నెం.60 ప్రకారం వేతనాల పెంచాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని కోరారు. కార్యక్రమంలో జీపీ కార్మికుల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గుర్వమ్మ, మండల శాఖ అధ్యక్షుడు వాసిమేకల వెంకటేశ్వర్లు, మండల నాయకులు ఎం.వెంకన్న, పి.నర్సయ్య, డి.రవి, బి.పరుషరాములు, టి.ముత్తయ్య, డి.సైదులు, ఎన్.గోపిరెడ్డి, రాజ్‌కుమార్, మల్సూర్, ఎం.రాజేష్, ఆర్.వెంకన్న, డి.రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

నడిగూడెం : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ మల్లెల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆయన మద్దతు తెలిపిన మాట్లాడారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేయాలని, కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, కొరట్ల శ్రీనివాస్, గ్రామ పంచాయతీ వర్కర్లు పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలని సమ్మె

చిలుకూరు : తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం గ్రామ పంచాయతీ కార్మికులు మండల పరిషత్ కార్యాలయం వద్ద సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా జీపీ కార్మికులు మాట్లాడుతూ పీఆర్‌సీలో నిర్ణయించిన మినిమమ్ బేసిక్ వేతనం రూ.19 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీఓ నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు, పంప్ ఆపరేటర్లకు జీతాలు ఇవ్వాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో జీపీ కార్మికుల సంఘం అధ్యక్షుడు కట్టికోల శ్రీనివాస్‌రావు, కార్మికులు తిరగమళ్ల వెంకటేశ్వర్లు, బండి ఉపేందర్, వద్రాణపు తిరపయ్య, పట్టపాక నాగేశ్వరరావు, బత్తిని నాగేంద్రబాబు, కట్టికోల శ్రీను, కిరణ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

గరిడేపల్లి : ప్రభుత్వం మల్టీపర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి యాకుబ్ కోరారు. గురువారం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 51 జీఓను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గోపగాని సత్యం, శ్రీను, వెంకన్న, నర్సిరెడ్డి, రాజు, మచ్చ సైదులు, కె.సైదులు, కోటేశ్వర్‌రావు, బాలకృష్ణ, లింగమ్మ, బిమమ్మ, రాజు, కనకయ్య తదితరులు ఉన్నారు.

జీపీ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ : గ్రామ పంచాయతీ కార్మికులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. జీఓ నెంబర్ 60 ప్రకారం కార్మికులు వేతనాలు పెంచాలన్నారు. రాష్ట్రం ఏర్పడి తొమ్మిది ఏళ్ల పూర్తయిన జీపీ సిబ్బంది సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు షేక్ హసన్, ఉపాధ్యక్షుడు కొండల్, రత్నం, యల్లమ్మ, ప్రసాద్, అంజయ్య, గోపయ్య, సత్తయ్య వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల కనీస వేతనం పెంచాలి

కోదాడరూరల్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని జీపీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ అన్నారు. గురువారం కోదాడలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, అర్హులైన సిబ్బందిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతనాన్ని రూ.19500కు పెంచాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ముత్తయ్య, లింగయ్య, ఉష, రామారావు, కరీం, కుమారి, సంధ్య, సైదులు, బాబు, వెంకటేశ్వర్లు ఉన్నారు.



మునగాలలోని ఎంపీడీఓ కార్యాయలం ఎదుట..



మఠంపల్లిలో మాట్లాడుతున్న శీలం శ్రీను



మేళ్లచెరువులో..

200 మందితో గోంగూర పంట కోత



అల్వాలపురం శివారులో గోంగూర కోస్తున్న కూలీలు

కోదాడరూరల్ : కోదాడ మండల పరిధిలోని అల్వాలపురంలో శనగల ఏడుకొండలు అనే రైతు 8 ఎకరాల్లో గోంగూర సాగు చేశాడు. ఆ పంటను ప్రముఖ పచ్చళ్ల తయారీకి పంపేందుకు గురువారం కోదాడ పరిసర ప్రాంతాల నుంచి రూ.200 కూలీ రేటుకు 200 మంది కూలీలను తీసుకొచ్చి కోయించాడు. ఎకరంలో 3 నుంచి 4 టన్నుల గోంగూర దిగుబడి వస్తుందని టన్ను రూ.32 వేలు ధర ఉన్నట్లు తెలిపారు. పెట్టుబడి ఖర్చులు పోను ఎకరానికి రూ.10వేల వరకు మిగులుతుందని చెప్పాడు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

మేళ్లచెరువు : రాష్ట్రంలోని పేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన పేదలకే గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలన్నారు. అదేవిధంగా నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను పేదలకు పంచాలని కోరారు. మేళ్లచెరువు మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ఇళ్లు నిర్మించుకున్న వారికి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అచ్చుతరావు, గుండు సైదులు, మరియమ్మ, వెంకటేశ్వర్లు, స్వామి, శ్రీను, సైదులు, ప్రకాశ్, నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.